క్లుప్తంగా

దిగబడిన భారీ వాహనం



మూలమలుపు వద్ద ఇరుకున్న వాహనం

కాగజ్‌నగర్ టౌన్: కాగజ్‌నగర్ పట్టణంలోని ఈఎస్‌ఐ గేటు సమీపంలోని మూలమలుపు వద్ద సిర్పూరు పేపరు మిల్లుకు వచ్చే భారీ వాహనం మూలమలుపు వద్ద బురదలో దిగబడింది. దీంతో గంటపాటు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది.

ప్రత్యేక పూజలకు అవకాశం

కాగజ్‌నగర్ రూరల్: శ్రావణ మాసం సందర్భంగా మండలంలోని ఈస్‌గాం శివాలయంలో నాలుగు సోమవారాలు భక్తులకు ప్రత్యేక పూజలు చేసే అవకాశం కల్పిస్తున్నట్లు ఆలయ ఈవో వేణుగోపాల్ గుప్త ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రావణ మాసంలో అభిషేకం చేసే భక్తులు ఆలయంలోని బుకింగ్ కౌంటర్ వద్ద రూ. 250 చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సెల్‌ఫోన్ అప్పగింత



అప్పగిస్తున్న పోలీస్ సిబ్బంది

వాంకిడి: మండలంలోని నవేగాం గ్రామానికి చెందిన మహేశ్ ఇటీవల తన సెల్‌ఫోన్‌ను పోగొట్టుకున్నాడు. పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ట్రేస్ చేసి ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఆదివారం బాధితుడికి ఫోన్ అప్పగించినట్లు ఎస్సై ప్రశాంత్ తెలిపారు. కానిస్టేబుల్ నయిమ్ పాల్గొన్నారు.

జీవో 49 రద్దు చేయాలి

రెబ్బెన: జీవో 49ను వెంటనే రద్దు చేయాలని సీపీఎం రాంపూర్ శాఖ కార్యదర్శి చాపిడి పురుషోత్తం అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జీవో 49 రద్దు చేయాలని డిమాండ్‌చేస్తూ ఆదివాసీ సంఘాలు సోమవారం తలపెట్టిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బంద్‌కు సీపీఎం సంపూర్ణ మద్దతు ప్రకటించిందన్నారు. సమావేశంలో సభ్యులు ఆత్మకూరి సతీశ్, చాపిడి శివ, నాయకులు శివ పాల్గొన్నారు.

రేపు జిల్లాస్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపిక

ఆసిఫాబాద్: తెలంగాణ బాక్సింగ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 22న ఉదయం 9 గంటలకు కాగజ్‌నగర్ సర్‌సిల్క్‌లోని తమిళ్‌మందిర్ స్కూల్‌లో జిల్లాస్థాయి సబ్‌జూనియర్ బాయ్స్ అండ్ గర్ల్స్ సెలెక్షన్ ట్రయల్స్ నిర్వహిస్తున్నట్లు పీడీ మధు ఒక ప్రకటనలో తెలిపారు. పోటీలో ఎంపికైన వారిని ఈ నెల 25, 26, 27వ తేదీల్లో హైదరాబాద్‌లోని షేక్‌పేట్ మున్సిపల్ బాక్సింగ్ కాంప్లెక్స్‌లో నిర్వహించే సబ్‌జూనియర్ బాల, బాలికల స్టేట్ బాక్సింగ్ చాంపియన్‌షిప్‌కు ఎంపిక చేస్తామన్నారు. ఆసక్తి గలవారు 2011 జనవరి 1 నుంచి 2012 డిసెంబర్ 31లోగా జన్మించిన వారు ఆధార్‌కార్డు, పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రం, రెండు పాస్‌ఫోటోలతో హాజరు కావాలని, వివరాలకు 97045 85279, 91771 12942 లను సంప్రదించాలని పేర్కొన్నారు.

భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్‌లో 3 ఏసీకోచ్

కాగజ్‌నగర్‌టౌన్: కాగజ్‌నగర్ నుంచి సికింద్రాబాద్‌కు నడిచే భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్ రైలు లో ప్రయాణికుల అభ్యర్థన మేరకు 3 ఏసీ కోచ్ ఏర్పాటు చేశారు. భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్ రైలులో సీసీ (చెయిర్‌కార్) రిజర్వేషన్ అందుబాటులో ఉండగా తృతీయ శ్రేణి, 3 ఏసీకోచ్‌ను చేర్చడంతో ప్రయాణికులకు ఎంతో సౌకర్యవంతంగా ఉండనుంది. దీంతో భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణించే ప్రయాణికుల సంఖ్య పెరుగనుంది.

ఘనంగా శీత్లా పండుగ



నైవేద్యం సమర్పిస్తున్న పూజారి

లింగాపూర్: మండలంలోని కొత్తపల్లిలో శీత్లా పండుగను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు శీత్ల భవానికి నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం గ్రామపెద్దలు మాట్లాడుతూ లంబాడీల ఆనవాయితీ నుంచి వస్తున్న సంప్రదాయమన్నారు. ప్రజలకు కలరా, డెంగీ, మలేరియా తదితర వ్యాధులు సోకకుండా, పశువులకు ఎలాంటి రోగాలు రా కుండా చూడాలని ఆషాఢమాసంలో శీత్లాభవానికి మొక్కలు చెల్లిస్తారని తెలిపారు. గ్రామపెద్దలు మో హన్‌సింగ్ నాయక్, రమేశ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాదవ్ లోకేందర్, ఆడే ఆత్మారాం, మాజీ సర్పంచ్, కారోబార్ తదితరులు పాల్గొన్నారు.

అధిక యూరియాతో నష్టం

- ఎకరాకుకి 2 బ్యాగులు చాలు..!
- తక్కువ వాడకంతో గాలి, నీటికి రక్షణ
- వ్యవసాయాధికారులు సూచనలు పాటించాలి



గోడౌన్‌లో యూరియాను పరిశీలిస్తున్న అధికారులు



యూరియా బ్యాగులు

కెరమెరి: పంట దిగుబడి కోసం రైతులు ఎరువులను అధికంగా వినియోగిస్తుంటారు. అందులో యూరియాదే అగ్రస్థానం. మొక్కకు నత్రజని ఇచ్చే ఎరువు అయినప్పటికి పరిమితికి మించి వేసుకుంటే నేల, గాలి, నీరు కలుషితమవుతున్నాయి. అంతేకాకుండా పంటలకు చీడపీడల బెడద ఎక్కువ కావడం, వాటి నివారణకు అధిక వ్యయం చేయాల్సి వస్తుంది. అందుకే అధిక మోతాదులో ఎరువుల వినియోగం తగ్గించి పరిమిత మేరకు వేసుకోవాలని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు.

మోతాదు మించితే..

రైతులు రెండు నుంచి రెండున్నర రేట్లు అధికంగా యూరియా వాడుతున్నట్లు గణాంకాలు సూచిస్తున్నాయి. తద్వారా పోషకాల సమతుల్యత లోపించడం, దిగుబడి తగ్గడమే కాకుండా నేల స్వభావం మారుతుంది. ముఖ్యంగా కాంప్లెక్స్ ఎరువుల కన్నా తక్కువ ధరకే లభ్యమవుతున్న యూరియా వేసిన వెంటనే పైరు పచ్చగా కనబడుతుండడంతో రైతులు యూరియా వేయడానికి మొగ్గుచూపుతున్నారు. అంతేకాకుండా తేలికగా ఉండడంతోపాటు త్వరగా నీటిలో కరిగే మొక్కకు అందుబాటులో మారుతుంది. అధిక యూరియా వాడడం మూలంగా సరైన సమయంలో పూత, కాత రాక ఆశించిన దిగుబడి లభించక రైతులు నష్టాల బాటపడుతున్నారు.

మండలంలో..

మండలంలో 31 పంచాయతీలు ఉన్నాయి. ఇందులో 8,210 మంది రైతులు ఉన్నారు. 29,321 ఎకరాల్లో పంటలను పండిస్తుండగా..26,230 ఎకరాల్లో పత్తి వేశారు. యూరియా 600 మెట్రిక్ టన్నులు అవసరం ఉండగా.. ఇప్పటికి 500 టన్నుల వినియోగం జరిగింది. మరో 100 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉంది. అంతర పంటగా కందిని వేస్తారు. ఒక్కో ఎకరాకు రెండు బస్తాలను మాత్రమే చివరి వరకు వేయాలని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు. అధికంగా యూరియా వాడడం వల్ల పంటల్లో నష్టం వాటిల్లే ప్రమాదం లేకపోలేదు. యూరియా వేప పిండితో కలిపి వేసుకుంటే నత్రజని సామర్థ్యం పెరుగుతుంది. అంతేకాకుండా చీడపీడలను అరికడుతుంది. భూమిలో తగిన తేమ ఉన్నప్పుడు యూరియా వేస్తే మంచిది.

అవసరం మేరకు వాడాలి



పంటల్లో అధిక దిగుబడిని ఆశించి రైతులు అధిక మోతాదులో యూరియా వాడుతున్నారు. పంటలకు అవసరం మేర వ్యవయాధికారులు సూచనలతో వినియోగించాలి. రైతులకు కావల్సిన యూరియా అందుబాటులో ఉంది.

– యుగేందర్, వ్యవసాయాధికారి, కెరమెరి

కనీస సౌకర్యాలు కరువు



విరిగిపోయిన మంచినీటి కుళాయిలు

కాగజ్‌నగర్ టౌన్: కాగజ్‌నగర్ రైల్వేస్టేషన్‌లోని ప్లాట్‌ఫాంపై కనీస సౌకర్యాలు కరువయ్యాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. తాగునీరు, కూర్చునేందుకు కుర్చీలు లేక అవస్థలు పడుతున్నారు. షెడ్లు ఉన్నా.. వాటి కింద కూర్చునేందుకు కుర్చీలు లేవు. రైల్వే అధికారులు స్పందించి వసతులు కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.



షెడ్డు ఉన్నా.. ఏర్పాటు చేయని బెంచీలు

పరువు హత్యకు పాల్పడ్డ దోషులను శిక్షించాలి

వాంకిడి: జగిత్యాల జిల్లా వెల్గటూరు మండలం కిషన్‌రావుపేటలో జరిగిన పరువుహత్య కేసులో దోషులను కఠినంగా శిక్షించాలని భారతీయ బౌద్ధ మహాసభ, అంబేద్కర్ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహారలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. అగ్రకులానికి చెందిన అమ్మాయిని మహార్ నేతకాని కులానికి చెందిన చల్లూరి మల్లేశ్ ప్రేమించాడనే ద్వేషంతో హత్య చేయడం హేయమైన చర్య అని అన్నారు. దోషులపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలన్నారు. వారిని శిక్షించేలా ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షుడు అశోక్ మహోల్కర్, సమతా సైనిక్‌దళ్ జిల్లా బాధ్యులు దుర్గం సందీప్, నాయకులు దుర్గం దుర్గాజీ, జైరాం ఉప్రె, శ్యాంరావు, రాజేశ్వర్, రమేష్ డోంగ్రె, విఠల్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అశోక్ మహోల్కర్

బంద్‌కు స్వచ్ఛందంగా సహకరించాలి



మాట్లాడుతున్న ఆదివాసీ నాయకులు



మాట్లాడుతున్న నాయకులు

బెజ్జూర్: జీవో 49ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం చేపట్టనున్న బంద్‌కు వాణిజ్య, వ్యాపారవేత్తలు స్వచ్ఛందంగాసహకరించాలని ఆదివాసీ సంఘం మండల అధ్యక్షుడు కోరత తిరుపతి, మండల సర్‌మేడి కోడప శంకర్‌లు కోరారు. ఆదివారం మండల కేంద్రంలోని ఆదివాసీ భవనంలో మాట్లాడారు. జీవో రద్దు చేయకపోతే మరో కుమురం భీం పోరాటానికి శ్రీకారం చుడతామన్నారు. టైగర్ కారిడార్ పేరుతో చెట్టు, పుట్టను నమ్ముకొని జీవించే ఆదివాసీల మనుగడను ప్రభుత్వాలు ప్రమాదంలోకి నెట్టేస్తున్నాయన్నారు. సమావేశంలో ఆదివాసీ నాయకులు సోయం చిన్నన్న, మేస్రం రాజారామ్, సిడాం సకారాం, తలండి మధుకర్, నైతం సత్తయ్య, మడవి మధునయ్య, పోతేటి సర్దాజీ, మడప శ్రీనివాస్, మానేపల్లి మల్లేష్, తోరం ప్రశాంత్ పాల్గొన్నారు.

బంద్ విజయవంతం చేయండి

పెంచికల్‌పేట్: ప్రభుత్వం టైగర్ కన్జర్వేషన్ కోసం జారీ చేసిన జీవో 49ని రద్దు చేయాలని నిర్వహించే బంద్‌ను విజయవంతం చేయాలని ఆయా పార్టీలకు చెందిన నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం వారు మాట్లాడుతూ ప్రభుత్వం పంచాయతీల తీర్మాణం లేకుండా ఏకపక్షంగా జీవో జారీ సరికాదన్నారు. గిరిజనులను అడవుల నుంచి తరిమివేసే కుట్ర చేస్తుందని ఆరోపించారు. జీవోకు మద్దతు జిల్లా వ్యాప్తంగా బంద్‌లో ప్రతిఒక్కరూ పాల్గొనాలని కోరారు. సమావేశంలో బీఆర్‌ఎస్ నాయకులు తొగయ్య, పాలె సంతోష్, పుల్గం దామోదర్, తదితరులు పాల్గొన్నారు.

జీవో 49ని రద్దు చేయాలి

ఆసిఫాబాద్: రాష్ట్ర ప్రభుత్వం జీవో 49ని వెంటనే రద్దు చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు దోని శ్రీశైలం డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో వల్ల జిల్లా ప్రజలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు. వేలాది ఆదివాసీ కుటుంబాల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. దొడ్డిదారిన తెచ్చిన జీవోను వెంటనే వెనక్కి తీసుకోవాలన్నారు. జీవో రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివాసీ సంఘాలు ఇచ్చిన ఉమ్మడి జిల్లా బంద్‌కు పూర్తి మద్ద తు ప్రకటించారు. బంద్‌కు ప్రతి ఒక్కరూ సహకరించి విజయవంతం చేయాలని కోరారు. పార్టీ జిల్లా నాయకులు కొట్నాక విజయ్‌కుమార్, అరిగెల మల్లికార్జున్, చెర్ల మురళి, సుచిత్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా బోనాల పండుగ



పోతురాజుల విన్యాసం



జిల్లాకేంద్రంలోని కసాబ్‌వాడిలో



పూజలు చేస్తున్న ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్



రెబ్బెన: డప్పువాయిద్యాల నడుమ బోనాలతో వెళ్తున్న భక్తులు

కాగజ్‌నగర్ టౌన్: కాగజ్‌నగర్ పట్టణంలో ఘనంగా నల్లపోచమ్మ బోనాల పండుగను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి మాజీ జెడ్పీ చైర్మన్ కోనేరు కృష్ణారావు దంపతులు పట్టు వస్త్రాలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం పట్టణంలోని లారీ చౌరస్తా నుంచి ఈఎస్‌ఐ గేటు సమీపంలోని నల్లపోచమ్మ దేవాలయం బోనాలతో డప్పుచప్పులు, పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలతో శోభాయాత్ర నిర్వహించారు. శోభాయాత్రలో మాజీ జెడ్పీ చైర్మన్ కోనేరు కృష్ణారావు పాల్గొన్నారు.

కౌటాల: మండల కేంద్రంలోని కంకలమ్మ ఆలయంలో భక్తులు భక్తిశ్రద్ధలతో ఆదివారం బోనాల పండుగను జరుపుకున్నారు. మార్కెట్ కాలనీ నుంచి ఆలయం వరకు మహిళలు బోనాల ఊరేగింపు నిర్వహించారు. అనంతరం ఆలయంలో బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. విస్తారంగా వర్షాలుగా కురిసి పంటలు సంమృద్ధిగా పండాలని, పాడి పశువులు, ప్రజలందరు క్షేమంగా ఉండాలని మొక్కుకున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సుల్వ కనకయ్య, తిరుపతి, గట్టయ్య, భీమయ్య, మౌనిశ్, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

కాగజ్‌నగర్ రూరల్: కాగజ్‌నగర్ మండలంలోని డాడానగర్ గ్రామంలోని పోచమ్మ తల్లికి బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆదివారం ఉదయం ప్రాణహిత నిలయం ఇంటి నుంచి బోనాన్ని ఎత్తుకొని గ్రామస్తులతో కలిసి పోచమ్మ తల్లికి బోనం సమర్పించారు. సిర్పూరు నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలు సంమృద్ధిగా పండాలని, ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ లెండుగురె శ్యాంరావు, లలిత, కమల, రమాదేవి, నక్క మనోహర్, జాక్, గ్రామస్తులు పాల్గొన్నారు.



పాల్గొన్న జెడ్పీ మాజీ చైర్మన్ కోనేరు కృష్ణారావు




రెబ్బెన: నెత్తిన బోనం ఎత్తుకున్న మాజీ జెడ్పీటీసీ సంతోష్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మహేశ్‌గౌడ్

ఆసిఫాబాద్: ఆషాఢమాసం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో బోనాల పండగను నిర్వహించారు. పట్టణంలోని ఆయా కాలనీలకు చెందిన ప్రజలు బ్యాండ్‌మేళాతో సామూహికంగా గ్రామదేవత ఆలయాల్లో పూజలు నిర్వహించి మొక్కలు చెల్లించుకున్నారు. వివిధ కాలనీల్లో పోచమ్మ ఆలయాలు సందడిగా మారాయి.

రెబ్బెన: మండల కేంద్రంలో ఆదివారం రేణుక ఎల్లమ్మ బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. మహిళలు నెత్తిన బోనాలను పెట్టుకుని డప్పువాయిద్యాల నడుమ ఆలయానికి తరలివెళ్లారు. మాజీ జెడ్పీటీసీ వేముర్ల సంతోష్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ రంగు మహేశ్‌గౌడ్, మాజీ సర్పంచ్ బొమ్మినేని అహల్యాదేవి వెళ్లారు. అమ్మవారి ఆలయంలో పూజలు నిర్వహించి బోనాలు సమర్పించారు.

గిరి గ్రామాలకు వెళ్లేదెలా?



కోతకు గురైన మురళీగూడ రోడ్డు

- రాళ్లు తేలిన రహదారులు
- గ్రామస్తులకు కాలినడకే శరణ్యం
- పట్టించుకోని అధికారులు

పెంచికల్‌పేట్: గిరి గ్రామాల్లో మౌలిక వసతులు, రో డ్డు, రవాణా వ్యవస్థలను మెరుగుపరిచేందుకు ని ధులు మంజూరు చేస్తున్నామని అధికారులు చెబు తున్నా.. క్షేత్రస్థాయిలో మాత్రం సమస్యలు పరి ష్క రం కావడం లేదు. ప్రభుత్వాలు, పాలకులు మా రి నా.. తమ తలరాతలు మారడం లేదని గుండెపల్లి, కమ్మర్‌గాం, నందిగామ, జిల్లెడ, మురళీగూడ గ్రా మాలప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కాలినడకనే వెళ్లాలి..

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మురళీగూడ గ్రామానికి వెళ్లే తాత్కాలిక రహదారిపైన పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. వర్షపు నీటికి కోతకు గురికావడంతో బండరాళ్లు తేలాయి. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. నిత్యవసర సరుకుల కోసం 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న పెంచికల్‌పేట్, బెజ్జూర్ మండల కేంద్రాలకు చేరుకోవడానికి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిత్యవసర సరుకులు చేత పట్టుకుని 3 కిలోమీటర్ల గుట్టపైన కాలినడకన ప్రయాణం చేసి గ్రామానికి చేరుకుంటున్నామని వాపోతున్నారు.

అంబులెన్స్ రాని పరిస్థితి..

గిరిజన గ్రామాల్లో అత్యవసర పరిస్థితులు తలెత్తితే కనీసం అంబులెన్స్ రాని పరిస్థితి నెలకొంది. వైద్యం కోసం గర్భిణులు, మహిళలు, వృద్ధులు పీహెచ్‌సీ పెంచికల్‌పేట్ చేరుకోవడానికి అవస్థలు పడుతున్నారు. గుంతలు పడిన రహదారిపైన వైద్యం కోసం పరుగులు తీస్తున్నారు.

రోడ్డు నిర్మించాలి



ప్రభుత్వాలు, పాలకులు ఎన్నికల సమయంలో గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పిస్తామని హామీ ఇస్తున్నారు. ఎన్నికలు అయ్యాక గ్రామాల వైపు కన్నెత్తి చూడటం లేదు. ప్రతీ రోజు ప్రయాణానికి ఇబ్బందులు పడుతూ గమ్యానికి చేరుకుంటున్నాము. అధికారులు, స్పందించి పక్కా రోడ్డు ఏర్పాటు చేయాలి.

– దుర్గం ముత్తయ్య, మురళీగూడ

టీఏజీఎస్ నుంచి బహిష్కరణ



మాట్లాడుతున్న విష్ణు

ఉట్నూర్‌రూరల్: తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం (టీఏజీఎస్) నుంచి ఉట్నూర్ మండల అధ్యక్షుడిగా పని చేస్తున్న కనక మలుకును బ హిష్కరిస్తున్నట్లు తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఉయిక విష్ణు తెలిపారు. ఆదివారం ఉట్నూర్‌లోని ఆదివాసీ భవ న్‌లో సంఘం జిల్లా కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. నిబంధనలకు వ్య తిరేకంగా, క్రమశిక్షణకు వ్యతిరేకంగా ఆయన ప్రవర్తించడంతో బహిష్కరిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయనకు సంఘానికి ఎటువంటి సంబంధం లేదని ఆదివాసీ ప్రజలు, విద్యార్థులు గమనించాలన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఆత్రం తనుష్, మడవి నాగోరావ్, తదితరులు పాల్గొన్నారు.